DVR & Dr. HS
MIC College of Technology
AUTONOMOUS
(Approved by AICTE & Permanently Affiliated to JNTUK, Kakinada)
Kanchikacherla - 521180, NTR Dist., A.P., India
Phones : 08678 - 273535 / 94914 57799 / 73826 16824
E mail: office@mictech.ac.in, Website: www.mictech.edu.in

Accredited by NAAC With Grade A+
ISO 9001:2015 Certified Institute

# ప్రెస్ నోట్

తేదీ: 09. 01. 2026

## మిక్ కళాశాలకు ఉత్తమ అధ్యాపక ప్రదర్శన అవార్డు

స్థానిక మిక్ కళాశాల, కంచికచర్లకు జూలై-డిసెంబర్ 2025 ఎన్‌పీటీఈఎల్ (NPTEL) సెషన్‌లో అధ్యాపకులు ప్రదర్శించిన విశేష ప్రతిభకు గాను ఉత్తమ అధ్యాపక ప్రదర్శన అవార్డు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. వంశీ కిరణ్ తెలిపారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఈ సెషన్‌లో మిక్ కళాశాల అధ్యాపకులు వివిధ ఎన్‌పీటీఈఎల్ ఆన్‌లైన్ కోర్సుల్లో చురుకుగా పాల్గొని, ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు గౌరవాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. అధ్యాపకుల కృషి, శ్రద్ధ మరియు విద్యా ప్రమాణాల పట్ల వారి అంకితభావం వల్లే ఈ గౌరవం దక్కిందని ప్రిన్సిపాల్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధిస్తూ విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తుందని ప్రిన్సిపాల్ వెల్లడించారు.

ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధ్యాపకులను కళాశాల సీఈఓ డి. పాండురంగ రావు, మేనేజ్‌మెంట్ మెంబర్ ఎమ్. సుహాస్, ప్రిన్సిపాల్ డా. టి. వంశీ కిరణ్, ఎన్‌పీటీఈఎల్ కోఆర్డినేటర్ వీ. పద్మజ మరియు ఇతర అధ్యాపకులు అభినందించారు.

9/01/2026
(డా. టి. వంశీకిరణ్)
ప్రిన్సిపాల్
Principal
DVR & Dr. HS MIC College of Technology
Kanchikacherla, NTR District

DVR & Dr. HS MIC COLLEGE OF TECHNOLOGY * Kanchikacherla Pin:521180 Ph:273535

**Contact**:
V Padmaja
8985823899


DVR & Dr. HS
MIC College of Technology
AUTONOMOUS